నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 7: ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్ర వారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చైతన్యపురి డివిజన్ కు చెందిన కాలనీ వాసులు బీఆర్ఎస్ నాయకుడు చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తామన్నారు. న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ సభ్యులతో కలిసి కాలనీ రోడ్ల సమస్యల గురించి, ద్వారకాపురం రోడ్ల సమస్యల గురించి, మహిళా దినోత్సవ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ సభ్యులు రోజా పద్మిని ,తెలంగాణ బ్రాహ్మణ సమితి చైర్మన్ వర ప్రసాద్, సాయి శైలేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన చైతన్యపురి బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, రోజా పద్మిని

నమూనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి...

మన్సురాబాద్: విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధనలు చేసి విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి సౌత్ అండ్ పార్క్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక టాలెంట్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన విద్య వైజ్ఞానిక సదస్సును ఆయన పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను ఆయన పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోచ్చన్నారు. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ ఎంతో అవసరమని ఉపాధ్యాయుల మార్గదర్శకంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ, మన్సురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు అనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, తూర్పాటి చిరంజీవి, ప్రిన్సిపాల్ సువర్చన, అభి తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు నిత్యావసరాలు అందజేత

సరుకులు అందజేస్తున్న రఘుకుమార్

ఆర్కేపురం, మార్చి 7: తుర్కయంజాల్ కాలనీకి చెందిన రఘుకుమార్, విజయలక్ష్మి కుమారుడు జగదీశ్వర సాయి కృష్ణ , నిఖిత పెళ్లి రోజు సందర్భంగా శుక్రవారం ఎల్‌బీ నగర్ లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ. 50 వేల విలువ గల రేషన్‌ను, శానిటేషన్, వస్తువులను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా రఘుకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు బియ్యం, పప్పులు, ఆయిల్స్, సైంటిఫిక్ , స్టేషనరీ, శానిటరీ ఐటమ్స్, ఇంకా అవసరమైన వస్తువులను అంద చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

ఆర్కే పురం, మార్చి 7: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీరామదాసు తేజావత్ అన్నారు. ఆర్కే పురం డివిజన్‌లోని గౌతమ్ మోడల్ పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయాన్ని గడపాలని అప్పుడే వారిలోని సృజనాత్మకత సామాజిక బాధ్యతలు పెంపొందుతాయని తద్వారా ఉత్తమ పౌరులుగా తయారవుతారని తెలిపారు. ప్రిన్సిపాల్ నరసింహ మాట్లాడుతూ చిన్నారుల్లో ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్ సాధిస్తున్నామని దీనికి సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జి రోహిణి, పీపీటీ ఇన్‌చార్జి స్వప్న ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి


ఎంపీడీవో సరితకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కందుకూరు , మార్చి 7: మండల పరిధిలోని దాసర్ల పల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోతు సరితకు బీఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు పోలేమోని అశోక్ ముదిరాజ్‌తో కలిసి పలువురు నాయకులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి రావలసిన మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని తెలిపారు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. 20 రోజుల నుంచి నీటి సమస్య ఉందని అయినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు తాగునీటి సమస్య రాలేదని తెలిపారు. మిషన్ భగీరథతో సమస్య పరిష్కరించారన్నారు. అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని వివరించారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆమె వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్‌డీ జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్, కృష్ణయ్య, పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం

ప్రొఫెసర్ జయలక్ష్మిని సత్కరిస్తున్న భోజిరెడ్డి ఇంజినీరింగ్ మహిళా కాలేజీ అధ్యాపకులు

సైదాబాద్ మార్చి 7: భోజిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం, జిజ్ఞాస-2025 శుక్రవారం తో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూహెచ్ యూజీసీ అఫైర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కఠోరమైన లక్ష్యాలను సాధించడానికి స్వీయ నియంత్రణ,స్వీయ క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. ప్రణాళిక బద్ధంగా, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, వాటిని సాధించడానికి సహాయపడటంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ గ్రేసి శైలశ్రీ మాట్లాడుతూ సాంకేతిక విప్లవంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల సెక్రటరీ డాక్టర్ సుధ, సీఓఓ డాక్టర్ సుజాత గంగాధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవన్, ఉప ప్రధానోపాధ్యాయుడు దయాకర్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ దీప్తి,ఆర్ మంజు భార్గవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పార్క్ పనులు పరిశీలన

పార్క్ పనులు పారిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్ కుమార్

ఎల్బీనగర్, మార్చి 7 : కొత్తపేట డివిజన్ తెలంగాణ పార్క్ నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. కాలనీవాసుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతున్నందుకు కాలనీ వాసులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేశ్, ఉపాధ్యక్షుడు టైగర్ రాకేశ్ యాదవ్, రత్న నగర్ కాలనీ అధ్యక్షుడు సంగ్రం, విజయ భాస్కర్, జస్పాల్ సింగ్, నర్సింగ్‌రావు, శివ నేత, శేషారావు, శ్రీనివాసు, రవీందర్, లలిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

శివం హిల్స్ కాలనీలో పర్యటిస్తున్న కార్పోరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సురాబాద్, మార్చి 7: దశల వారీగా శివారు కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. మన్సురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి శివం హిల్స్ కాలనీలో శుక్రవారం మార్నింగ్ వాక్ నిర్వహించి అక్కడి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివం హిల్స్ కాలనీలోని పార్కు స్థలంలో త్వరలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీలో అంతర్గత యూజుడీ వ్యవస్థను పునరుద్ధరించడంతోపాటు సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. గౌతమ్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, సత్యం రెడ్డి, నర్సిరెడ్డి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ రేవతి

కందుకూరు, మార్చి 7 : మహిళలు సంఘాలుగా ఏర్పడి పాల కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని కందుకూరు పశు వైద్యశాల డాక్టర్ రేవతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చిప్పలపల్లిలో మహిళా రైతులతో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు .మహిళలను సన్మానించిన అనంతరం పాడి పశువులపై అవగాహన కల్పించారు. పాల దిగుబడి మెలుకువలు, నట్టలు నివారణ ,మందుల ప్రాముఖ్యత గురించి వివరించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు పాడి పశువుల పై అవగాహన ఉండాలని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు .పాల దిగుబడిని పెంపొందించుకోవాలని తెలిపారు. మహిళలు సంఘాలు ఏర్పడి సమిష్టిగా ఉంటూ పాల కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మార్కెట్లో పాలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సంఘాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తెలిపారు. వీర్ బార్ కంపెనీ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ అనిల్ కుమార్ ,వెంకటేశ్ , సాజిత్, మహిళలు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనరిక్ ఔషధాల వినియోగం ఉత్తమం

జమ్మిగడ్డ పీహెచ్‌సీలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి 7 : జనరిక్ ఔషధాల వినియోగం ఉత్తమమని, అపోహలు విడనాడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ పీహెచ్‌సీ లో జరిగిన 'జన ఔషధ దివస్ ' కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనరిక్ ఔషధాలు ఉత్తమమైనవని, తక్కువ ధరకు మెడికల్ షాపుల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ఔషధాల వినియోగం పై అవగాహన పెరగాలన్నారు. ప్రతిఏటా జన ఔషధ దివస్ జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయరాణి, లక్ష్మీ నారాయణ పటేల్, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, రహీం పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ఆర్కే పురం, మార్చి 7: మహిళ ఒక అమ్మగా, ఒక చెల్లిగా ఒక భాగస్వామిగా, ఒక కూతురిగా అనేక పాత్రలు పోషిస్తుందని ఎస్ఆర్ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామచంద్ర రావు తెలిపారు. కోటపాటి ఫౌండేషన్ ,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా స్ఫూర్తి అవార్డు ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జనరల్ సెక్రటరీ కొల్లి మాధవి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీల పాత్ర పెరుగుతూ వచ్చి, వివిధ వేదికలు మహిళా దినోత్సవాలకు స్థానం కల్పించాయని తెలిపారు. అనంతరం 'మహిళా స్ఫూర్తి అవార్డు' గ్రహీతలు డాక్టర్ సృజన(మోడల్), మంతెన శాంతి కుమారి(హైకోర్టు లాయర్), డాక్టర్ ఆలూరి విజయ లక్ష్మి (రచయిత్రి), కేతా శ్రీ దివ్య రెడ్డి (గోల్డ్ మెడలిస్ట్), అరుణ జ్యోతి (సమాజ సేవకురాలు), బుక్కపట్నం రమాదేవి (కవయిత్రి), కోకిల సుజాత (రచయిత్రి), ఉప్పు అంబిక (ఉపాధ్యాయురాలు), మమత (సోషల్ వర్కర్) లను అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్ రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, వి.కె.వి ఫౌండేషన్ ఫౌండర్ ఓరుగంటి కృష్ణవేణి, నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ రాధా కుసుమ, నిర్వాహకులు మురళీమోహన్ రాజు, కోటపాటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామచంద్ర రావు

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే..

మన్సురాబాద్: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనందంగా ఉండడంతో పాటు అభివృద్ధి చెందుతుందని ఎల్బీనగర్ కామినేని దవాఖాన సీనియర్ గైనకాలజిస్ట్, డాక్టర్ బి. మేనక తెలిపారు. ఎల్బీనగర్ లోని కామినేని దవాఖాన ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మహిళ కోసం ప్రత్యేక ప్యాకేజీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాలపై అశ్రద్ధ వహించకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ఎల్బీనగర్ కామినేని ఆధ్వర్యంలో పలు పరీక్షలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన, డాక్టర్ ఏ ప్రసన్న, డాక్టర్ లత, డాక్టర్ వాసవి పాల్గొన్నారు.

జ్యోతి కి స్నేహిత మహిళ అవార్డు

ఆర్కే పురం: కొత్తపేటకు చెందిన వీరవెల్లి జ్యోతి స్నేహిత మహిళ అవార్డును అందుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ హస్తినా మహిళా మండలి ఫౌండర్, అధ్యక్షురాలు డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా ఆధ్వర్యంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను వీరవెల్లి జ్యోతి కి స్నేహిత అవార్డును నిర్వాహకులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించినప్పుడే దేశం ముందుకు వెళుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ అవార్డు తనలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ సందర్భంగా పలు సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలు పీఆర్ చౌదరి, సబ్ ఇన్‌స్పెక్టర్ తేజస్వి, డాక్టర్ గీత, కవిత, అనిల్ పాల్గొన్నారు

మహిళలకు సన్మానం..

సైదాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మలక్ పేట మహిళా సమాజం అధ్యక్షురాలు, నిమ్స్ దవాఖాన విశ్రాంత పీఆర్ఓ అనురాధతోపాటు పలువురు మహిళలను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా సమాజం అధ్యక్షురాలుగా అనురాధ మహిళలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు మహిళలందరికీ ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, మహిళా సమాజం ప్రతినిధులు, బీజేపీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రత్యేక ప్యాకేజీని ఆవిష్కరిస్తున్న ఎల్బీనగర్ కామినేని వైద్యులు

అవార్డులు అందుకున్న మహిళలు

అనురాధను సత్కరిస్తున్న కార్పొరేటర్ కొత్త కాపు అరుణ

ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

మన్సురాబాద్, మార్చి 7: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, మన్సురాబాద్ కు చెందిన ఇరుగు రమేశ్ కుమారుడు విష్ణు(19) పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. రమేశ్‌శుభకార్యానికి హాజరయ్యేందుకు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం బయటకు వెళ్లాడు. గురువారం రాత్రి 8:50 గంటలకు ఇంటి యజమాని రమేశ్‌కు ఫోన్ చేసి విష్ణు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా.. కుమారుడైన విష్ణు ఇంటి సీలింగ్‌రాడ్ కు చీరతో ఉరివేసుకొని మృతి చెంది కనిపించాడు. కొన్ని రోజులుగా విష్ణు ఓ యువతితో ప్రేమలో ఉన్నాడని.. సదరు యువతి ప్రేమను నిరాకరించడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా

ఎల్బీనగర్, మార్చి 7 : సీఎం సహాయనిధితో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని బొగ్గరపు దయానంద్ గుప్తా అన్నారు. భవానీ నగర్ కాలనీ వాసి భీహు రాజుకు మంజూరైన రూ. 3 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఒక వరంగా మారిందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్, మార్చ్ 7 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు ఫీడర్లలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి శనివారం మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. సరస్వతి నగర్, శ్రీనగర్, విజయపురి నగర్, శ్రీ లక్ష్మి నగర్, ఉదయ నగర్, అశోక్ నగర్, ప్రశాంత్ నగర్, రాఘవేంద్ర నగర్, సాయి మారుతి నగర్, ఉదయలక్ష్మి నగర్, కేశవ్ నగర్, బృందావన్ కాలనీ, ఆకృతి టౌన్‌షిప్, సిద్ధార్థ స్కూల్ మెయిన్ రోడ్ పరిధి, ద్వారకనగర్ ఫేస్ 1, ఫేస్ 2, ఆంజనేయ నగర్, కేశవ్ నగర్, ఉదయ నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదు.

కాప్రా: సైనిక్ పురి సబ్ స్టేషన్ 11 కేవీ విజయపురి ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా సైనిక్ పురి పార్ట్ , విజయపురి, రుక్మిణి పురి పార్ట్ ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణ తెలిపారు.

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో నేడు కరెంట్ కోత విధిస్తున్నామని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 11 కేవీ అంకిరెడ్డిపల్లి ఫీడర్ మరమ్మతులు ఉన్నందున మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు అంకిరెడ్డిపల్లి, శివాజీనగర్, కీసరగుట్టరోడ్డు, కీసర సినిమా టాకీస్, మల్లికార్జుననగర్, వీఆర్ఆర్, లలిత వెంచర్, రిజిస్ట్రార్ కార్యాలయం, చంద్రగిరి కాలనీ, కీసర గ్రామంలోని అగ్రికల్చర్ ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు.

దోమల నిర్మూలనకు డ్రోన్ల వినియోగం

కాప్రా, మార్చి 7: కాప్రా డివిజన్లో పలు కాలనీల్లో మురుగునీటి గుంటల్లో దోమల ఉత్పత్తి పెరగకుండా చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ స్వర్ణ రాజు తెలిపారు. సాకేత్ కాలనీ సమీపంలోని పార్క్ రెసిడెన్సీ, గోకుల్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ సమీప ప్రాంతాల్లో ఎకరం లోని మురుగుగుంటలో దోమల లార్వా పెరగకుండా ఎల్బీనగర్ జోన్ నుంచి ప్రత్యేకంగా డ్రోన్లను తెప్పించి రసాయనాలు పిచికారీ చేస్తున్నారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ స్వర్ణరాజు శుక్రవారం ప్రారంభించారు. ఎంటామాలజీ సిబ్బంది చేపడుతున్న చర్యలకు డ్రోన్ల వినియోగం ఉపకరిస్తుందన్నారు. సిబ్బంది చేరుకోలేని మురుగునీటి మధ్య ప్రాంతాల్లో డ్రోన్లు ఉపయోగపడుతాయని కార్పొరేటర్ తెలిపారు. మురుగు గుంటల్లో మలేరియా నిర్మూలన బాల్స్ వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజు, ఎంటామాలజీ అసిస్టెంట్ రమేశ్, సూపర్‌వైజర్ విష్ణుమోహన్ పాల్గొన్నారు.